


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
T/TG/2024/1225/9690/1229




ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 15 ఎడిటర్ : పాలగోని రాజేష్ మంగళవారం -11 -03-2025 పేజీలు : 8 వెల : 4-00



## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

**ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి**

హైదరాబాద్,**సాయి సూర్య** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి

మిగతా 2లో

## క్యాబ్ తరహా అంబులెన్స్ సేవలు

**కొత్త తరహా సేవలకు జెన్జో శ్రీకారం**

ముంబయి,మార్చి10: క్యాబ్ సర్వీసుల్లానే అంబులెన్స్ సర్వీలసులు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఇక దేశంలో అత్యవసర సమయాల్లో అంబులెన్సుల




వివరాలు 2లో

## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్



- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం : కేటీఆర్

హైదరాబాద్,**సాయి సూర్య**

అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు

మిగతా 2లో

## పార్లమెంట్‌లోబీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

**తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా :**





- కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి తానే
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,**సాయి సూర్య** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు.

మిగతా 2లో

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపైచర్చకు పట్టు

**దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య**

**లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ,**సాయి సూర్య**

ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత,



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు.

## వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక ఎండిన పంటలు



- దేవాదుల నీటిని విడుదల చేయకుండా తాత్సారం
- చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

2లో





**మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు**

నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు

వివరాలు 2లో

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13న ఉపసంహరణ రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం

మిగతా 2లో



హైదరాబాద్/అమరావతి,**సాయి సూర్య** : రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని

మిగతా 2లో

మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా
Social Media లో గడుపుతూ ఉంటారా ...?
మీకు తెలుసా ...?
మీ వయసు 18 సంవత్సరాలు నిండినట్లయితే ...
ఇప్పుడు మీరు ఆన్లైన్ లో వర్క్ చేస్తూ నెల నెలా ...
15,000 నుంచి 20,000
సంపాదించే అవకాశం ఉంది. కంపెనీ వివరాలు, వర్క్ వివరాల కోసం వెంటనే
6305474556 నెంబర్‌కు హాయ్ అని వాట్సాఫ్ చేయండి.
STUDENTS, EMPLOYEES, HOUSE WIFE`S
కూడ చేయవచ్చు.

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపైచర్చకు పట్టు

సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందో ళనలు ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్ల మెంట్ నియోజ కవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగు తున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు

## క్యాబ్ తరహా అంబులెన్స్ సేవలు

కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండకపోవచ్చు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్ ప్రొవైడర్ జెన్జో.. కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. క్యాబ్ తరహాలో కాల్ చేసిన 15 నిమిషాల్లోనే అంబులెన్సు సదుపాయాన్ని కల్పించేందుకు 450 నగరాల్లో 25 వేల ప్రైవేటు అంబులెన్సులను ప్రారంభించింది. అత్యవసర సమయాల్లో స్పందించే తీరు, ప్రథమ చికిత్స, సీపీఆర్ శిక్షణ అందించేందుకు జొమాటో సహా ఇతర ఇ-కామర్స్ సంస్థలతో జట్టు కట్టినట్లు జెన్జో తెలిపింది. సాధారణంగా డెలివరీ సిబ్బందే ముందుగా స్పందిస్తుంటారని, అందుకే వారికి ప్రాణాలను కాపాడే పద్ధతులపై అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. డిజిటల్ టెక్నాలజీ సాయంతో మెడికల్ ఎమర్జెన్సీ సేవల మౌలిక సదుపాయాలను అందించడమే తమ లక్ష్యమని జెన్జో సహ వ్యవస్థాపకులు, సీఈఓ శ్వేత మంగళ్ తెలిపారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో 1800 102 1298 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకే తరహా ఛార్జీల విధానం ఉంటుందని పేర్కొన్నారు.

### రాష్ట్ర ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో నేడు వర్క్‌షాపు

అమరావతి,మార్చి10 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలెప్మెంట్ అనే వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. ఎస్ ఆర్‌ఎం యూనివర్సిటీలో ఉదయం 10 గంటల నుంచి ఈ వర్క్‌షాప్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు సాయంత్రం 4.30 గంటలకు హాజరవుతారు. ఏపీ ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పాపులేషన్ మేనేజ్మెంట్‌పై అంతర్జాతీయ, జాతీయ నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో భాగస్వాములవుతారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎఆర్‌ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్మించిన సీవీ.రామన్ బ్లాక్, గంగ హాస్టల్ భవనాలను ప్రారంభిస్తారు.

## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

హైదరాబాద్,మార్చి10: తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్భంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. . స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

(మొదటి పేజి (తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలిం చాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహ రణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷-గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హాసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్‌ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు.

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్‌ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజి (తరువాయి)


ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



# తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

(మొదటి పేజి (తరువాయి)

నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో



జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

## పుట్టపర్తి చేరుకున్న లోకేశ్, అనగాని

అనంతపురం,మార్చి10 పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిసత్యప్రసాద్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, ఎస్పీ వీ రత్న, పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రివర్యులు ప్లలె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





## వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక ఎండిన పంటలు

జనగామ,మార్చి10 ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నీరందక ఎండిన పంటలకు ఎకరాకు 20వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నా యని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు. దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్‌కు రూ.7వేల కోట్ల బిల్లులు చెల్లించక పోవడం వల్ల 33 రోజులపాటు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని హరీశ్‌రావు తెలిపారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని.. పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు నిల్చున్నారా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు.

# ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం 30000 వేలు రూపాయలు చెల్లించాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం





చండూర్ మార్చి 10 (సూర్య టుడే):
ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30000 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నేర్మట రెవిన్యూ గ్రామ పరిధిలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరి పంట పొలాలను పరిశీలన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరగట్ల యాదయ్య కౌలు కి 15 ఎకరాల భూమికి లక్ష 30 వేల రూపాయలకు కౌలుకు తీసుకున్నాడని, ఇందులో రెండు ఎకరాల పొలం నాటు వేయగా పచ్చకలుపు, దున్నకానికి, పై మందులకు పెట్టుబడులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున రెండెకరాలకు 40 వేల రూపాయల పెట్టుబడి అయిందని రైతు సంఘం బృందానికి రైతులు తెలియజేశారని ఆయన అన్నారు. ఈ రకంగా నేర్మట గ్రామంలో ఈరగట్ల శ్రీకాంత్, కడారి లింగస్వామి, వజ్జ నగేష్, ఈరటి యాదయ్య, లక్ష్మయ్య, వరికుప్పల వెంకన్న, ఈరటి రాములువీరి పంట పొలాలు కూడా పూర్తిగా ఎండిపోయినావని ఆయన అన్నారు. ఇందులో ఈరగట్ల శ్రీకాంత్, ఈరగట్ల యాదయ్య పొలంతో పాటు, మిరప చేను కూడా వీరితో పాటు 20 మంది రైతుల వివరి పంట పొలాలు, మిరప తోటలు ఎండిపోయినవని ఆయన అన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి,ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతుల వారిగా నష్టపరిహారం అంచనా వేసి ఎకరానికి వరి పంట పొలాలకు 30 వేల రూపాయలు, మిర్చికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి నరసింహా, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల నరసింహ, ఈరగట్ల యాదయ్య, రాములమ్మ, బొమ్మరగోని నరసింహ, బొమ్మరగొని యాదయ్య, నారపాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మొండి గౌరెల్లి గ్రామ ప్రజలు ఏం పాపం చేశాము


- -ప్రజావాణిలో గ్రామస్తుల ఆవేదన
- -మండలానికి 4 కి.మీ. దూరమే
- -డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 10):. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపింది. ఫ్యూచర్ సిటీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో, ఇబ్రహీంపట్నం, మంచాల మండలం, కొన్ని గ్రామాలతో పాటు, యాచారం మండలంలో 17 గ్రామాలు ఫ్యూచర్ సిటీలో కలిపి అధికారులు తెలుపగా, మొండి గౌరెల్లి, మంతన్ గౌరెల్లి, మంతన్ గౌడ్ ఈ మూడు గ్రామాలను ప్రతిపాదనలో చేయలేదు. మేము ఏం పాపం ప్రభుత్వానికి చేసాము, మొండి గౌరెల్లి గ్రామ ప్రజలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం డిఆర్ఓ సంగీత కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, కొలన్ బుచ్చిరెడ్డి, ఓ బి సి జిల్లా అధికార ప్రతినిధి నక్క శ్రీనివాస్ యాదవ్, బుచ్చిరెడ్డి, మాదం జంగయ్య, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గూడాల వెంకటేష్ మాట్లాడుతూ.. యాచారం మండల కేంద్రానికి మొండి గౌరెల్లి గ్రామం 4 కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అనువైన ప్రదేశం అని కూడా తెలియజేశారు. వెనుకబడిన గ్రామమని గుర్తించాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఫ్యూచర్ సిటీలో మొండి గౌరెల్లి గ్రామాన్ని కల్పకపోతే ఆందోళన చేస్తామని చెప్పారు. మా గ్రామానికి కూడా అభివృద్ధి దశలో తీసుకెళ్లాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలు నిలిపివేయాలి

- -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మౌళి మహేష్, మండల ఉపాధ్యక్షుడు మందలింగం
- -ఎస్సీ ఉప కులాలకు అన్యాయం చేయొద్దు
- -నిరాహార దీక్షలు చేయడానికి సిద్ధం



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 10):. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే అంతవరకు గ్రూపు 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను వెంటనే నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్, మండల ఉపాధ్యక్షుడు మందలింగం సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, ఎం ఈ ఎఫ్, ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల తో మండల కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ ఉపకులాలకు 9% రిజర్వేషన్ ప్రకటించడం ద్వారా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరగా, ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిన అమలు చేయకపోవడం వల్ల ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో చట్ట సవరణ చేసిన తర్వాత, గ్రూప్ ఫలితాలను వెలువర్చాలన్నారు. అప్పుడే ఎస్సీ మాదిగలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రి , గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ మాణయ్య ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 10) షాద్ నగర్ నియోజకవర్గంలోనిచౌదరిగూడ మండలం పద్మారం గ్రామంలో మాజీ ఎంపిటిసి మానయ్య ఇటీవల కాలం లో ద్విచక్ర వాహనం పై ప్రమాదవశాత్తు గాయపడిన కారణంగా పద్మారం లోని వారి స్వగృహంలో పరామర్శించారు. ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, జడ్పీటీసీ తనయుడు రామక్రిష్ణ,మాదేవిపూర్ రవిందర్ రెడ్డి, బాబురావు, సత్య ప్రమోద్, మల్లేష్, అంకం శేఖర్,అంకం పాండు, మల్లేష్, రాములు, ఖలీల్, ధీమ గణేష్, తదితరులు కలిసి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## నేడు టి యు డబ్ల్యూ జె జిల్లా మహాసభ విజయవంతం చేద్దాం..

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 10): టి యు డబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 11 శంకర్ పల్లి ప్రగతి రిసోర్స్ లో జరిగే జిల్లా రెండవ మహాసభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్ లు పంపిణీ

**ఏసీపి కే పి వి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్.**



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 10క్లింకార ఫౌండేషన్ చైర్మన్ గుడివాక లక్ష్మి ఆధ్వర్యంలో ఏసీబీ కేపీవి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ ముఖ్య అతిథులుగా హాజరై సోమవారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి విద్యాధికారి హిర్య నాయక్, మాజీ ఆర్మీ అభిమన్యు, యూత్ ప్రెసిడెంట్ ఎడమ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు అచ్చన శ్రీశైలం ,జ్యోతి భాస్కర్ రెడ్డి , అభిమన్యు యూత్ వైస్ ప్రెసిడెంట్ చేగురి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి నీ ఇడ్ల స్థలాలకు, క్రీడా స్థలాలకు కేటాయించాలని షాద్ నగర్ ఆర్డీవోకు కు తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన గ్రామ యువకులు



షాద్ నగర్ సూర్య టుడే(మర్చి10) :
ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో సర్వేనెంబర్ 2 ( రెండు)లో 7:00(ఏడు ఎకరాల) భూమి ప్రభుత్వ భూమి, అధికారులు గుర్తించినందుకు గాను, గ్రామ యువకులు అధికారులను అభినందిస్తూ.. గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు, ఇవ్వాలని మరియు యువకులకు క్రీడ మైదానాలకు గాను ఇవ్వాలనిసిందిగా సోమవారం షాద్ నగర్ ఆర్డి ఓ కు మరియు ఫరూక్ నగర్ తాసిల్దార్ కు గంట్లవెల్లి గ్రామ యువకులు వినతి పత్రం ఇచ్చారు.
వినతి పత్రం ఇచ్చిన, అనిల్ కుమార్, నరసింహులు, కృష్ణ, రాజు, శ్రీకాంత్, యాదగిరి, ముస్తఫా నాగేష్,బాలరాజు తదితరులు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి దృష్టికి కేశంపేట్ ,కొత్తపేట రోడ్డు సమస్య

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 10):- కేశంపేట మండల కేంద్రం నుండి,అసంపూర్తిగా ఉన్న కొత్తూరు కేశంపేట సింగల్ లైన్ రోడ్డును పూర్తి డబల్ లైన్ రోడ్ గా మార్చుటకు బిజేపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి రోడ్డు విషయం (ఉత్తరము) మెమొరండం ఇచ్చి మాట్లాడుతూ...ఇంతకు ముందు కొత్తూరు నుండి కేశంపెట్ వరకు డబల్ లైన్ రోడ్ నిదుల కొరత కారణంగా పూర్తి కాలేదు.కావున దీనిని పూర్తి చెయ్యాలని జిల్లా అధ్యక్షులు బొక్కనరసింహ రెడ్డి విన్నవించడం జరిగింది .దీనికిగాను కేంద్ర మంత్రి బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సానుకులంగా స్పందించి సంబంధిత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారితో ఫోన్ లో మాట్లాడి నిధులు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ తరపున జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కేశంపేట్ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక, మరియు రొల్లు రఘురాం గౌడ్ కేశంపేట్

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
మంగళవారం 11 మార్చి 2025

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికులు, పద్మశాలీయులు

**చేనేత కార్మికులకు రూ. లక్ష రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి , అందుకు తీవ్ర కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**చండూరులో పద్మశాలీయుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళం ప్రకటించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూర్ మార్చి 10 (సూర్య టుడే):
సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ



దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను, రావిరాల రాజు, అశోక్, బిక్షం, మణికుమార్ రవి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న రైతు రుణమాఫీ, రైతు భరోసా రైతు ఖాతాలలో జమ చేయాలి:

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**



చండూర్ మార్చి 10 (సూర్య టుడే): పెండింగ్ లో ఉన్న రైతు రుణమాఫీ, రైతు భరోసా రైతు ఖాతాలలో జమ చేయాలి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంట్లో చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు నల్ల చట్టాలను విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ మార్కెట్లను ప్రైవేటుకరణను ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నూతన అధ్యక్షునిగా కొత్తపల్లి నరసింహ, మండల కార్యదర్శిగా ఈరటి వెంకటయ్య, మరో ఐదుగురుతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల యాదయ్య, నరసింహ, రాములమ్మ, యాదయ్య, నరసింహ, నారపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా శ్రీ శ్రీ శ్రీ తిరుమలనాథ స్వామి రథోత్సవం





చండూర్ మార్చి 10 (సూర్య టుడే): సోమవారం రోజు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ తిరుమలనాథ స్వామి( గుట్ట ) పై రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా మూడు రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని సోమవారం రోజు ముగించడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఆలయ కమిటీ చైర్మన్ ఓర్సు రాజు, గ్రామ ప్రముఖులు కాటం వెంకటేష్, నీలకంఠం లింగస్వామి, ఎర్పుల దామోదర్, చింతకింది అజయ్, కుర్రు రాజు, విగ్నేష్, గణేష్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# ఇబ్రహీంపట్నం గురుకుల సంక్షేమ వసతి గృహంలో సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 10
ఇబ్రహీంపట్నం గురుకుల రెసిడెన్షియల్ వసతి గృహంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విగ్రహాలకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోడ.సామేలు,రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.సామెల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. వెనుకబడ్డ కులాలకు విద్యను అందించాలని అస్పృశ్యత పోవాలని మూఢనమ్మకాలను విడనాడాలని అనేక పోరాటాలు చేసి సాధించిన సావిత్రిబాయి పూలేకు జోహార్లు అర్పిస్తూ సోమవారం మనువాదులు సరస్వతి దేవి చదువుల తల్లిగా ముందుకు తీసుకొస్తున్న పరిస్థితి ఉంది .దీనిని విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని తెలియవలసిన అవసరం ఈ సమాజానికి ఎంతైనా ఉందని అన్నారు.

మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. మహిళా సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్రి నిమ్న వర్గాలకే కాకుండా అన్ని వర్గాల మహిళలకు విద్య ఎంతో ముఖ్యమైనదని, ఇల్లాలి చదువు ఇంటికి దీపంగా వెలుగునిస్తుందని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర ప్రాథమిక విద్యా నేర్చుకొని ఆహ్మదనగర్ పూణే మహారాష్ట్రలో ఉపాధ్యాయ శిక్షణ పొంది, స్త్రీలు బాలికలు అంటరాని దళితకులాలు చదువుకోకూడదనే నియమ సాంప్రదాయాన్ని అధిగమించి ఎంతో సాహసంతో 1848లో తన భర్త జ్యోతిరావు పూలతో కలిసి నిమ్న కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి ఉపాధ్యాయురాలు ఆ మహాతల్లి, ఈ పాఠశాలను నడపడం ఇష్టం లేక ఉన్నత అగ్రవర్గాలకు నచ్చక మూసివేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచి వెళ్లే దారిలో ఆ తల్లి పై బురద చల్లడం పేడ రాళ్లు విసరడం అసభ్య పదజాలంతో తిట్టడం చేసేవారు. అయినా తన లక్ష్యం విడువకుండా ఒక చీర తన బ్యాగులో పెట్టుకొని పాఠశాలకు పోయిన తర్వాత మార్చుకొని, బాలికలకు విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అదేవిధంగా ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఏనలేని సేవ చేశారు. భర్త చితికి భార్య నిప్పు పెట్టకూడదనే సాంప్రదాయం ఉండేది. అంత దుఃఖ సాగరంలో కూడా తన భర్త చితికి నిప్పు పెట్టిన గొప్ప సహసవంతురాలు. ఆసాంప్రదాయాన్ని వ్యతిరేకించి ఆదర్శానికి పునాది వేసిన గొప్ప ఆదర్శవంతమైన మార్గం ఈ సమాజానికి ఆ రోజుల్లో నిర్దేశించిన గొప్ప సంఘసంస్కర్త. సమాజ అభివృద్ధికి చదువు ఎంతో ముఖ్యమైనదిని తెలియజేస్తూ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి పెన్నులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ ఎల్లేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నూతన గంటి. పురుషోత్తం, కెవిపిఎస్ అధ్యక్షులు ఏర్పుల .వీరేశం, ఉపాధ్యాయులు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో కావలి బుగ్గ రాములు, మాధగోని జంగయ్య గౌడ్



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 10
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని అక్షయ పంక్షన్ హాల్లో జరిగిన ఆరుట్ల గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు. నూకం మల్లేష్ ముదిరాజ్ కూతురు శ్రుతి, కుమారుడుసృజన్ నూతన పట్టు వస్త్రలంకరణ మహెూత్సవం జరిగింది. కార్యక్రమానికి మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. నూకం. నగేష్ ముదిరాజ్, నూకం. జంగయ్య ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు నూకం.సత్తయ్య ముదిరాజ్, దాసరమోని. మరయ్య ముదిరాజ్,పూజారి బాలరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో మొండి గౌరెల్లి గ్రామాన్ని కలపడాన్ని కి ఎమ్మెల్యే కృషి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎట్టి లక్ష్మయ్య**
**- గ్రామ ప్రజలందరూ ఆందోళన చెందవద్దు**
**- ఎమ్మెల్యే కృషితో యాచారం మండలం అభివృద్ధి**



యాచారం సూర్య న్యూస్ (మార్చి 10):. ఫ్యూచర్ సిటీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో మొండి గౌరెల్లి గ్రామాన్ని కలపడానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృషి చేస్తున్నాడని, గ్రామ ప్రజలు ఎవరు ఆందోళన చెందుద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎట్టి లక్ష్మయ్య భరోసా ఇచ్చారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడు తూ... తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. యాచారంలో 17 గ్రామాలు ప్రతిపాదన తీసుకోగా, మిగిలిన మూడు గ్రామాలను కూడా ఎమ్మెల్యే ఆలోచిస్తున్నాడని చెప్పారు. మండలంలో ప్రజలు నాయకులు ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మూడు గ్రామాలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఒకవేళ మొండి గౌరెల్లి, మంతన్ గౌరెల్లి, కేసి తండా కల్పకపోతే ఆందోళనలు, ధర్నాలు చేయవలసి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అందుకని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రజావాణికి (62) ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 10సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 29, ఇతర శాఖలు %-% 33, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 11 మార్చి 2025

# శ్రీ మల్లికార్జున బేకరి ప్రారంభించిన - మాజీ సర్పంచ్



చండూర్ మార్చి 10 (సూర్య టుడే):
నాంపల్లి మండలం పరిధిలోని నేరల్లపల్లి గ్రామ వాస్తవ్యులు ఏడ్పుల వెంకన్న చండూర్ మున్సిపాలిటీ లో బస్ స్టాప్ దగ్గర అపోలో ఫార్మసీ పక్కన నూతన శ్రీ మల్లికార్జున బేకరి ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు. ఈ కార్యక్రమంలో బొల్లం మహేందర్, బొల్లం సతీష్ , సమీర్, శ్రీను, విష్ణు, విజయ్, బొమ్మగోని నరేందర్, కొంక దేవేందర్, కావలి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.**
**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు.**



దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి10
దేవరకొండ పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ రేకుల రాజారావు పాల్గొని.ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా డాక్టర్ ఏకుల రాజారావు మాట్లాడుతూసావిత్రి బాయ్ పూలే జీవితం నేటి సమాజం లో ఉన్నటువంటి యావత్ మహిళా సమాజానికి ఆదర్శం అనిమహిళలు సమాజం లో అన్ని రంగాలలో ముందుండి సమాజానికిధిక్సూచిగా రానిస్తూనవ సమాజ నిర్మాణం కోసం తోడ్పడుతూ సేవ చేస్తూ అగ్రగామిగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మెడ సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ ,వెంకటయ్య బయ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విశాలాంధ్ర రిపోర్టర్ శ్రీనివాస్మృతి

**ముగిసిన శ్రీనివాస్ అంత్యక్రియలు**





తుర్కయంజాల్-సూర్య టుడే:విశాలాంధ్ర దినపత్రిక సీనియర్ రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు తుర్కయంజాల్‌లో ముగిశాయి. శ్రీనివాస్ భౌతికకాయానికి మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టి యు డబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, టిపిసిసి సభ్యులు కాకుమను సునీల్, మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, మేతరి దర్శన్, కాకుమాను సునీల్, బీఆర్ఎస్ నేతలు చెవుల దశరథ, బొడ్డు శ్రీనివాస్, చందు, బీజేపీ నేతలు బోసుపల్లి ప్రతాప్, బచ్చిగళ్ల రమేష్, ఎలిమినేటి నర్సింహారెడ్డి, సీపీఎం నాయకుడు డి.కిషన్, వద్దిగళ్ల బాబు, పట్నం రమేష్, జంతుక సైదులు, కుంచం వెంకటకృష్ణ, శ్రీకాంత్‌నాయక్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ మిర్రర్ అధినేత గంగాధర్, సీనియర్ రిపోర్టర్లు జంగయ్య, కిషోర్, ప్రభాకర్, సురేందర్, యాదగిరి, మణి, సత్యం, రాజేష్, జగన్, రమేష్, కార్తీక్, నాగార్జున, ఆనంద్, వెంకటేశ్, మల్లేశ్, మహేష్, రాజు, సురమోని బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# చింతపల్లి మండల కేంద్రంలో వందల సంఖ్యలో కనువిందు చేసిన ఆలమంద

## గోమాతలపై ప్రత్యేక కథనం.

చింతపల్లి,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 8
చింతపల్లి మండల కేంద్రంలో శనివారం వందల సంఖ్యలో ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో అచ్చంపేట నియోజకవర్గం గణపురం గ్రామానికి చెందిన ఆలమందతో గోగ్రసం కొరకు జిల్లా కాని జిల్లాకు గోవులను తరలిస్తూ శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని పాత ఊరు నుండి వెళుతూ సాయి సూర్య దినపత్రికకు కంటపడింది. గోవులను కాచే వారిని విచారించగా వారు మాట్లాడారు. గోవులను సంరక్షించేందుకు మా కుటుంబాలను వదిలి కూడా గోమాతలకు సేవ చేస్తున్నామని వారు వివరించారు. గోమాతలను చూసిన ఆనందంలో గ్రామంలోని కొంతమంది గో సంరక్షకులు చెనమోని రాములు, సముద్రాల నగేష్, శివర్ల రమేష్, వెన్నం శేఖర్,బొడ్డు మహేష్, గొడుగు శీను, వనం మధు,మాట్లాడుతూ హిందువులకు ఆవు ఆరాధ్యమైనదని ఆవులో సకల దేవతలు ఉంటారని పురాణాలు చెపుతున్నాయన్నారు. ఆవు పాదాల్లో పిత్రుదేవతలు, అడుగుల్లో అకాశ గంగ, స్థనాలలో చరుర్వేదాలు పాలు పంచామృతాలు, కడుపు కైలాసం, ఇలా ఒక్కొ భాగంలో ఒక్కో దేవతకు నివాసం. అందుకే గోమాతకు ప్రధక్షిణం చేస్తే సకల దేవతలకు ప్రదక్షిణం చేసినంత ఫలితం వస్తుందని ప్రదక్షిణలు చేస్తుంటారు. పూజలు చేస్తుంటారు. గోవు నుండి లభించే పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం లలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని ప్రతీతి. గోవు పాలు, పెరుగు, నెయ్యి వీటి యొక్క పోషక విలువలు, ఆరోగ్య గుణాలు అందరికి తెలిసినదే. తల్లుల వద్ద పాలు లేని చిన్న పిల్లలకు ఆవు పాలే శరణ్యం: ఆహారంగానే కాకుండా అరాధ్యంలోను అనగా పూజ పునస్కారాలలోని వీటి ప్రాశస్త్యం తెలియని వారుండరు. అలాగే ఆవు పేడతో పూజా స్థలంలో అలికి ముగ్గు పెట్టి పూజా కార్యక్రమం మొదలెడతారు. సకల దోష నివారణకు ఆవు పంచితాన్ని ఇంటా బయట చల్లు తారన్నారు.
సుబ్ర పరిచే ద్రావణాలు తయారు చేస్తారు. తెలుగు బాలలు అమ్మ అనే మాట తర్వాత మొదటిగా నేర్చేది ఆవు అనే మాటనే. రైతుకు వెన్నెముక వంటిది ఆవు. రైతుకు భూమి లేక పోయినా ఆవులుంటాయి. వాటిని అడవుల్లో మేపుకొచ్చి వాటి పాల ఆధారంగా బతగ్గలడు. ఆవుకు పుట్టిన కోడెలు (ఎద్దులు) రైతుల భూములను దున్నుతాయి. బండ్ల ద్వారా రైతు పంటలను ఇళ్లకు చేర వేస్తాయి. ఆ విధంగా ఆవులు రైతులకు అనేక విషయాలలో అండ దండగా వుంటాయి. అందుకే రైతులు



ఆవులను ప్రేమిస్తాడు, పూజిస్తాడు, ఆరాదిస్తాడు, పోషిస్తాడు. తమ పిల్లలు లాగా కాపాడు కుంటాడు. ఆవు పేడ ద్వారా గోబర్ గ్యాసు ఉత్పత్తి చేసి వంట చెరుకుగా వాడు కుంటాడు. మిగిలిన వ్యర్థాన్ని పంట పొలాలకు ఎరువుగా వాడు కుంటాడు. చివరకు ఆవు చనిపోయిన తర్వాత కూడా దాని చర్మాన్ని చెప్పులకు ఉపయోగిస్తారు. ఈ విధంగా మనిషికన్నా ఆవే గొప్ప. ఈ విషయాన్ని ఆవు స్వగతంలో చెప్పుతున్నట్లు ఒక సినిమా పాట ఉంది. వినరా.. వినరా.... నరుడా తెలుసు కోరా పామరుడా...... గోమాతను నేనేరా నాతో సరిపోలవురా ......... ఇలా ఆపాట చాల హృద్యంగా సాగుతుంది. గో సంరక్షణార్థం మనదేశంలో చట్టాలు చాలానే ఉన్నాయి. కాని వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగా ఉందన్నారు.

# సీతారాంపేట్ జర్నలిస్టు కాలనీలో ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, పాత్రికేయ సోదరుల సమక్షంలో జన్మదిన వేడుకలు.**



ఇబ్రహీంపట్నం సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 10టి యు డబ్ల్యూ జే 143 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు, టివి5 సీనియర్ జర్నలిస్ట్ సూరమోని సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం సీతారాంపేట్ జర్నలిస్టుల కాలనీలో ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా.. శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, ఆత్మీయులు, జర్నలిస్టులు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ యాదవ్, మహేందర్, చెరుకూరు రాజు పాండురంగారెడ్డి, పసునూరు వెంకటేష్, చెరుకూరు మల్లేష్, జగన్, కుమార్, హనుమంతు సుదర్శన్, సురేష్, నగేష్, శ్రీనివాస్, రాఘవేందర్, నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

# దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు

హైదరాబాద్ - సూర్య టుడే:దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు.




విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు ఉన్నాయి.మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాల యంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఇక్కడ సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది సహకారంతో అధికారులు గతంలో ఐటీ శాఖకు సమర్పించిన రిటర్న్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సోదాలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగే అవకాశం ఉంది.విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయో గిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్‌లో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువగా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు.

# ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



చండూర్ మార్చి 10 (సూర్య టుడే):
చండూరు మండలం ధోనిపాముల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజు అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా తిప్పర్తి గాయత్రి, కలెక్టర్ గా తిప్పర్తి శ్రావ్య, ముఖ్యమంత్రిగా ఆన్నెపాక జతిన్, ఎంపీడీవో గా నీలకంఠం నిపుణ, జిల్లా విద్యాధికారిగా కొండపల్లి అనూష, ప్రధానోపాధ్యాయులుగా కొండపల్లి తేజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పట్టణ తైక్వాండో క్రీడాకారులు బెల్టుల ప్రదానోత్సవం




చండూర్ మార్చి 10 (సూర్య టుడే):ఆదివారం 9 - 3 - 2025 రోజున నల్గొండ పట్టణం లోని సన్ లైట్ అకాడమీలో తైక్వాండో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల రమేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్గొండ వన్ టౌన్ ఎస్సై శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టు ప్రధానం చేయడం జరిగింది. వివిధ బెల్టు విభాగంలో ఈ క్రింది విద్యార్థులు అర్హత సాధించడం జరిగింది ఎల్లో బెల్ట్ - కె. రేవంత్ కె. రుత్విక్, కె వెంకట సాయి, ఎల్లో వన్ - జి. శ్రాఘ్వి, బి. అనన్య, ఎన్. ప్రణతి, ఎన్. మధుశ్రీ ఎండి. షాబాజ్, గ్రీన్ - జె. ప్రశాంత్, బిక్రమ్ మౌర్య, ఎండి. మధర్, గ్రీన్ వన్ - ఎం. సాత్విక్ సాయి పాల్గొన్నారు.

## సంపాదకీయం

# విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్సయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి. చర్చించకూ డదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణ న,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తు న్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్లాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా

పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు.అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్ధం కావాలి.

# జట్టు గెలుపు కోసం ఎత్తులు వేయడంలో దిట్ట

## రోహిత్ శర్మ అరుదైనా నాయకుడు- విజయాల కోసం సొంత రికార్డులకు దూరం



న్యూఢిల్లీ,మార్చి10 రోహిత్ శర్మ కెప్టెన్సీలో అత్యధిక విజయాలు సాధించిన ఘనత ఉంది. 2023లో ప్రపంచకప్ కూడా చేతిదాకా వచ్చి పోయింది. అదొక్కటే రోహిత్ కెప్టెన్సీలో జరిగిన పొరపాటుగా చూడాలి. దాదాపు ఆడిన ప్రతి మ్యాచ్‌లో పట్టుదలగా ఆడి జట్టును గెలిపించడంలో రోహిత్ దిట్ట. ధోనీ తరవాత అత్యధిక సకస్సెస్ రేట్ అతనిదే. కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ ఘనతలు పరిశీలిస్తే... ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, 2023 వన్డే ప్రపంచకప్ రన్నరప్ వంటివి ప్రధానంగా చెప్పుకోవాలి. టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన 55 మ్యాచ్‌ల్లో 41 గెలిచాడు. రోహిత్ విజయాల శాతం 75.92. సక్సెస్ రేటులో కోహ్లి, ధోనీ కంటే ముందున్నాడు. ఒకే సైకిల్‌లో ఆసియాకప్ , టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెరీర్‌లో ఏ బ్యాటర్‌కు సాధ్యం కానివిధంగా మూడు వన్డే డబుల్ సెంచరీలు చేసిన రోహిత్ కెప్టెన్‌గా పూర్తిగా జట్టుకు అంకితమ య్యాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో అతడు గణాంకాలను పట్టించుకోకుండా విజయం కోసమే ఆడటం మొదలుపెట్టాడు. ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసి.. ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం అతడి నైజం. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్‌లో అతడు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు 40ల్లో వికెట్ సమర్పించుకొన్నాడు. అయినా.. ఒక శతకం, రెండు అర్ధశతకాలు వచ్చాయంటే ఏ స్థాయిలో ఆడాడో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో ఏకంగా 597 పరుగులు చేశాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫ్గీ ÷నైల్స్‌లో తన వైఖరికి పూర్తి విరుద్ధంగా 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. ఓపిగ్గా పిచ్‌పై ఎక్కువ సేపు ఉండేందుకు యత్నించాడు. ఇక తాను ఫామ్‌లో లేనని.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్ట్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగి బెంచ్‌పై కూర్చోవడం రోహిత్‌కే చెల్లింది. అదే హిట్‌మ్యాన్ దుబాయ్‌లో జరిగిన ఫైనల్స్‌లో నిలబడి విజయం అందించాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్‌కప్.. ఛాంపియన్స్ ట్రోఫీ.. మూడు మెగా టోర్నీల్లో కలిపి భారత్‌కు ఒక్కటే ఓటమి..! వరుసగా మూడుసార్లు ÷నైల్స్‌కు చేర్చడమే కాదు.. అందులో రెండుసార్లు జట్టుకు టైటిల్స్‌ను అందించడం అంటే సామాన్యం కాదు. భారత క్రికెట్ కెప్టెన్సీలో సరికొత్త ప్రమాణాలను రోహిత్ పరిచయం చేశాడు.

రోహిత్ శర్మ నాయకత్వంలో వ్యూహాల విషయంలో భారత జట్టు మిగిలిన టీమ్‌లకు అందనంత దూరంలో ఉంది. మైదానంలో ఏం చేయాలి.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరి పాత్ర ఏమిటీ అనే దానిపై






సభ్యులకు క్లారిటీ ఉంటుంది. ప్రస్తుత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్‌ను పైకి తేవడం.. రాహుల్‌ను ఫినిషర్‌గా దింపడం వంటివి దీనిలో భాగమే. వ్యక్తిగత గణాంకాలకు దూరంగా ఉంటూ విజయాలను అందించే విషయంలో మిగిలిన ఆటగాళ్లకు రోహిత్ ఆదర్శంగా నిలిచాడు. ఆ తర్వాత నుంచే టీమ్ ఇండియాలో 'సెల్ఫ్‌లెస్' ప్లే వైఖరి మెరుగుపడింది. ఈ సిరీస్‌లో శ్రేయస్, కేఎల్ రాహుల్, అక్షర్, హార్దిక్ బ్యాటింగ్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించింది. జట్టులో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని మాజీ కెప్టెన్ కోహ్లి పెంచాడు. అలానే సెల్ఫ్‌లెస్' ఆటను రోహిత్ ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ తన సహచరులను సంపూర్ణంగా నమ్ముతాడు. వారిపై వచ్చే విమర్శలు పట్టించుకోడు. దీనికితోడు వారు ఫామ్ విషయంలో ఇబ్బందుల్లో ఉంటే తగినన్ని అవకాశాలు ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. ముఖ్యంగా గిల్ వంటి యువ ఆటగాడు ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నా.. అతడి స్థానాన్ని మార్చలేదు. షమీ వంటి సీనియర్ గాయం నుంచి కోలుకొని బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ ఆడేందుకు జట్టులోకి రావాలని యత్నించినా.. రోహిత్ అంగీకరించలేదు. అతడు పూర్తిగా కోలుకోకుండా వచ్చి గాయం తిరగబెట్టడం తనకు ఇష్టం లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఫలితంగా షమీ పూర్తిగా కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడి విజేతగా నిలవగలిగాడు.రోహిత్ గంటలకొద్దీ ప్రత్యర్థి ఆటగాళ్ల వీడియోలు చూస్తూ గడుపుతాడు. వారి లోపాలు.. బలహీనతల ఆధారంగా తన వ్యూహరచనకు పదును పెట్టుకొంటాడు. కాకపోతే.. తాను చూసింది.. మనసులో అనుకొంది మొత్తం చెప్పి బౌలర్లను గందరగోళానికి గురిచేయకుండా సూటిగా సుత్తి లేకుండా చెప్పడం రోహిత్ ప్రత్యేకత. రోహిత్ మైదానంలో ఒత్తిడిని కనిపించనీయడు. జట్టు ఓటమి అంచున ఉన్నా.. గెలుపునకు చివరివరకు ప్రయత్నించడం అతడి స్టైల్. 2018 ఆసియాకప్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై చివరి బంతికి జట్టు విజయం సాధించింది. ఇక టీ20 ప్రపంచకప్ ÷నైల్ మ్యాచ్ దీనికి ఉదాహరణ. స్టబ్స్, మిల్లర్, క్లాసన్ నిలకడగా దక్షిణాఫ్రికాను విజయం వైపు నడిపిస్తున్న వేళ హార్దిక్‌ను రంగంలోకి దించి ఫలితం రాబట్టాడు. 15వ ఓవర్ తర్వాత నుంచి మ్యాచ్‌పై పట్టుబిగించి దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో రచిన్-యంగ్ జోడీ బలపడుతున్నవేళ పరిస్థితి చేజారక ముందే.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌ను రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టాడు. మ్యాచ్ మొత్తంలో స్పిన్నర్లతోనే 38 ఓవర్లు వేయించాడు. ఫలితంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ చాలా మందకొడిగా సాగింది. ఇలా వ్యూహాలు పన్నుతూ జట్టుకు విజయాలు అందించడంలో రోహిత్ మేటి అని చెప్పక తప్పదు.

# కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ

### భారత్‌తో సంబంధాలు పునరుద్దణకు పెద్దపీట

న్యూఢిల్లీ,మార్చి10 కెనడా లిబరల్ పార్టీ దేశ తదుపరి ప్రధానమంత్రిగా మార్క్ కార్నీని అత్యధిక మెజారిటీతో ఎన్నుకుంది. జస్టిన్ ట్రూడో స్థానంలో మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. తుది లెక్కల ప్రకారం, లిబరల్ పార్టీ నాయకత్వ ఓట్లలో పోలైన బ్యాలెట్లలో కార్నీ 85.9శాతంసాధించి గెలిచారు. జస్టిన్ ట్రూడో స్థానంలో కార్నీ బాధ్యతలు స్వీకరించి, కొంత కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటాడు. ఎందుకంటే కెనడాలో అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలి. విజయోత్సవ సభలో కార్నీ మాట్లాడుతూ ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్(యుఎస్) కెనడాను నియంత్రణ సాధించేందుకు ప్రయత్నిస్తోందని హెచ్చరించారు. ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. యుఎస్ కెనడా వనరులను, నీటిని, భూమిని, దేశాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కెనడియన్ కార్మికులు, కుటుంబాలు, వ్యాపారాలపై ట్రంప్ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మార్క్ కార్నీ భారత్-కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు. న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ( నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని



చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం

దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యం లో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.

. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పార్టీ విధేయతలకు పెద్దపీట

### సోము వీర్రాజుకు బిజెపి ఛాన్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక చేసిన పార్టీ



అమరావతి,మార్చి10: పార్టీ విధేయత, క్రమశిక్షణకు బిజెపి పెద్దపీట వేసింది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి అవకాశం ఉంటుందని తెలిపింది. గతంలో కూడా సోమువీర్రాజు ఎమ్మెల్సీగా పనిచేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఆయన పనిచేశారు. పొత్తులో భాగంగా ఇప్పటికే ఒక ఎమ్మెల్సీ అభ్యర్థి స్థానాన్ని బీజేపీకి కేటాయించారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమువీర్రాజు పేరును ఖరారు చేసినట్లు బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజుకు ఢిల్లీ నుంచి సమాచారం అందించారు. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో సోమువీర్రాజు ఎమ్మెల్సీగా పనిచేశారు. ఆ తరువాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆయన తరువాత దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. అయితే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చివరి నిమిషం వరకు బీజేపీ సీనియర్ నేత పాకాల సత్యనారాయణ, సోమువీర్రాజు విషయంలో పార్టీ హైకమాండ్ కాస్త తర్జనభర్జనకు గురైనప్పటికీ చివరకు సోమువీర్రాజు పేరునే ఖరారు చేసింది అధిష్టానం.

సూర్య తెలుగు దిన పత్రిక
మంగళవారం 11 మార్చి 2025




## రోజంతా లాభాలు.. చివర్లో నష్టాలు.. 200 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్




దేశీయ సూచీలు నష్టాల బాట పట్టాయి. సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్టం నుంచి ఏకంగా 700 పాయింట్లకు పైగా పడిపోయింది. నిఫ్టీ కూడా అదే బాటలో కొనసాగింది. మరోవైపు అంతర్జాతీయంగా ఉన్న ప్రతికూల సెంటిమెంట్ కూడా ఈ నష్టాలకు కారణంగా నిలుస్తోంది.
రోజంతా లాభాలు.. చివర్లో నష్టాలు.. 200 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్..
రోజంతా లాభాల్లో పయనించిన దేశీయ సూచీలు చివర్లో నష్టాల్లోకి జారిపోయాయి. అమెరికా వాల్‌స్ట్రీట్ ఫ్యూచర్స్ నష్టాలతో ప్రారంభం కావడంతో అక్కడి నుంచి సంకేతాలు అందుకున్న దేశీయ సూచీలు నష్టాల బాట పట్టాయి. సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్టం నుంచి ఏకంగా 700 పాయింట్లకు పైగా పడిపోయింది. నిఫ్టీ కూడా అదే బాటలో కొనసాగింది. మరోవైపు అంతర్జాతీయంగా ఉన్న ప్రతికూల సెంటిమెంట్ కూడా ఈ నష్టాలకు కారణంగా నిలుస్తోంది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా భారీగా పతనమయ్యాయి
శుక్రవారం ముగింపు (74, 3329)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 100 పాయింట్లకు పైగా లాభంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లకు పైగా పెరిగి 74, 741 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే చివరి గంటలో పరిస్థితి తిరగబడింది. అమ్మకాలు జోరుగా సాగడంతో ఇంట్రాడే గరిష్టం నుంచి సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్లు పడిపోయింది. చివరకు సెన్సెక్స్ 217 పాయింట్ల లాభంతో 74, 115 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 92 పాయింట్ల నష్టంతో 22, 460 వద్ద స్థిరపడింది.
సెన్సెక్స్‌లో సోలార్ ఇండస్ట్రీస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాలను ఆర్జించాయి. టిటాగర్, కేఈఐ ఇండస్ట్రీస్, బిర్లాసాఫ్ట్, డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 750 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 280 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.33 గా ఉంది.

# నేటి బంగారం,
## వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



దేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా ఒత్తిడికి లోనవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ నిర్ణయాలు సహా పలు అంశాల నేపథ్యంలో పసిడి రేట్లలో మార్పు వస్తుంది. ఈ నేపథ్యంలో నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.
నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..
భారతదేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కానీ వెండి ధరలు మాత్రం కొంత స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నిర్ణయాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా అమెరికా డాలర్ విలువ పెరగడం, వడ్డీ రేట్ల మార్పు వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో నేడు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.
ఈరోజు గోల్డ్ రేట్లు..
బంగారం, వెండి ధరలు ప్రతి రోజు కూడా మారుతుంటాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ప్రస్తుతం 2025 మార్చి 10న తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,770కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390గా ఉంది. అదే సమయంలో వెండి ధర కేజీకి రూ. 108,000 స్థాయికి చేరుకుంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 80,540కి చేరగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,850కి చేరుకుంది.



# జియో హాట్‌స్టార్..
## వ్యూయర్‌షిప్ రికార్డ్స్ అన్నీ బద్దలు!

దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 థ్రిల్లింగ్ ఫైనల్ లో భారత్ తిరుగులేని విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో ఈ ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్ కూడా భారీ రికార్డ్ కూడా సాధించింది. ఈ మ్యాచ్ ను భారీ సంఖ్యలో అభిమానులు వీక్షించారు.మొదట ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో తలపడింది భారత్. అప్పుడు ఈ రసవత్తరమైన పోరును జియో హాట్‌స్టార్‌లో దాదాపు 66 కోట మంది వీక్షించారు. అంతకుముందు ఫిబ్రవరి 23న జరిగిన భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ ను 60.2 కోట్ల మంది చూశారు. ఇప్పుడా వ్యూవర్‌షిప్ రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సెట్ చేసింది ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్. మొదట న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆడేటప్పుడు 39.7 కోట్ల వ్యూస్ నమోదయ్యాయి. ఆ తర్వాత భారత్ ఇన్నింగ్స్ ఆడే సమయంలో ఆ వ్యూవర్స్ సంఖ్య భారీగా పెరిగిపోయాయి. రోహిత్ శర్మ, గిల్ భాగస్వామ్యం నెలకొల్పేటప్పుడు, కోహ్లీ ఔట్ అయ్యే సమయంలో వ్యూవర్‌షిప్ భారీగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా 90.1 కోట్ల వ్యూస్ వచ్చినట్లు సమాచారం అందింది.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో టీమిండియా 252 పరుగుల లక్ష్యాన్ని 49 ఓవర్లలో ఛేదించి ఘన విజయాన్ని అందుకుంది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. రోహిత్ శర్మ (83 బంతుల్లో 76బీ 7ఐ4, 3ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కివీస్ ప్లేయర్ రచిన్ రవీంద్ర 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు.












# రోహిత్‌కు హగ్ ఇచ్చి అనుష్క శర్మ కంగ్రాట్స్

ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత జట్టులో ఆసక్తికర పరిణామాలు కనిపించాయి. తన భార్య రితికా, కుమార్తెతో కలిసి రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకుంటుంటే బాలీవుడ్ హీరోయిన్, విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ వీరి సెలబ్రేషన్లో భాగమయ్యారు. టీమిండియాను ఛాంపియన్ గా నిలిపిన రోహిత్ శర్మకు అనుష్క శర్మ హగ్ ఇచ్చి, కంగ్రాట్స్ చెప్పారు. అనుష్క ఏదో చెప్పడంతో రోహిత్ శర్మ సైతం గట్టిగా నవ్వేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జడేజా విన్నింగ్ షాట్ కొట్టిన అనంతరం మొదట కోచ్ కన్సల్టెంట్ అభిషేక్ నాయర్ తో కలిసి డ్రెస్సింగ్ రూము డగౌట్ లో విరాట్ కోహ్లీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు. వెంటనే భారత ఆటగాళ్లు దుబాయ్ స్టేడయంలోకి వెళ్లి తమదైన రీతిలో డ్యాన్సులు చేస్తూ.. సహచర ఆటగాళ్లను లిఫ్ట్ చేసి తమ ఆనందాన్ని పంచుకుంటూ విజయాన్ని ఆస్వాదించారు. ఆ సమయంలో రోహిత్ శర్మ వికెట్ పట్టుకుని కనిపించాడు. వెంటనే కోహ్లీ సైతం ఓ వికెట్ తీసుకోగా.. ఈ ఇద్దరూ స్టార్ బ్యాటర్లు వికెట్లతో దాండియా ఆడుతూ సరదాగా కనిపించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో విజయం అనంతరం కోహ్లీ, రోహిత్ ఎంతగా భావోద్వేగానికి లోనయ్యారో క్రికెట్ ఫ్యాన్స్ అంతా గమనించారు. వరుసగా రెండో ఐసీసీ టోర్నీలో భారత్ విజయం సాధించడంతో దిగ్గజ ఆటగాళ్లు అయిన రోహిత్, కోహ్లీలు చిన్నపిల్లల్లా మారిపోయి మైదానంలో స్టెప్పులేస్తూ.. వికెట్లతో దాండియా సైతం ఆడుతూ గతంలో ఎన్నడూ చూడనంత ఉత్సాహంగా కనిపించారు. 2019 వన్డే వరల్డ్ కప్ అనంతరం వీరి మధ్య విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది.
సోషల్ మీడియా అకౌంట్లలోనూ పరస్పరం అన్ ఫాలో చేసుకోవడంతో ఆ వదంతులకు మరింత బలం చేకూరింది. కానీ గత వన్డే వరల్డ్ కప్ సమయానికి వీరి మధ్య విభేదాలు తొలగిపోయాయి. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కీలక ఆటగాళ్లు కావడంతో కఠిన పరిస్థితులను ఎదుర్కోన్న వీరు రోకో ధ్వయంగా మారారు. రోహిత్, కోహ్లీలో ఎవరో ఒకరు నిలబడ్డారంటే టీమిండియా పరుగుల ప్రవాహాన్ని ఆపలేం అనేలా మార్చేశారు. టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచాక రోహిత్, కోహ్లీలు భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టడం అభిమానులను సైతం కదిలించింది. తాజాగా వారి సెలబ్రేషన్ వీడియలో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 11
మార్చి 2025

# నందినీరెడ్డితో మరోసారి సమంత



హీరోయిన్ సమంత, లేడీ డైరెక్టర్ నందిని రెడ్డిది హిట్ కాంబినేషన్. కృష్ణవంశీతో పాటు పలువురి దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేసిన నందినీ రెడ్డి ఆ తర్వాత దర్శకురాలిగా మారి పలు విజయవంతమైన చిత్రాలను రూపొందించారు. 'అలా మొదలైంది'తో దర్శకురాలిగా కెరీర్ ప్రారంభించిన నందినీ రెడ్డి స్టార్స్ వెనక పడుకుండా, కథకు ప్రాధాన్యమిచ్చి సినిమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సిద్ధార్థ్, సమంత జంటగా గతంలో 'జబర్ దస్త్' మూవీని తెరకెక్కించారు నందినీరెడ్డి. ఆ సినిమా పెద్దంతగా ఆడలేదు. అయితే ఆ తర్వాత వచ్చిన 'ఓ బేబీ' ఘన విజయం సాధించింది. అంతేకాదు... స్టార్ నటీమణులు లక్ష్మీ, సమంతలకు, నాగశౌర్య, తేజ సజ్జా, రావు రమేశ్‌లకు మంచి పేరునూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు మరోసారి సమంత నాయికగా తానో సినిమా చేయబోతున్నానని నందినీ రెడ్డి తెలిపింది. నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టిపెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. వెబ్ సీరిస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఇవాళ మహిళలకు చిత్రసీమలో తగిన ప్రాధాన్యం లేదనేది వాస్తవం. అలానే వేతనాల విషయంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా సమంత తన సొంత చిత్రంలో అందరికీ సమాన వేతం, గౌరవం అందిస్తోందని నందినీ రెడ్డి తెలిపింది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. అయితే అది సమంత ఓన్ బ్యానర్ లో ఉంటుందా? లేకపోతే... వేరే నిర్మాణ సంస్థ వీరితో మూవీ చేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. విశేషం ఏమంటే... సమంత, నందినీ రెడ్డి అనుబంధం ఎప్పటి నుండి బలంగా కొనసాగుతోంది. ఆ మధ్య ఆహా ఓటీటీలో సమంత 'సామ్ జామ్' పేరుతో చేసిన టాక్ షో కు నందినీ రెడ్డి క్రియేటివ్ డైరెక్టర్ గా వ్యవహరించింది. నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టిపెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. తన సొంతబ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఇవాళ మహిళలకు చిత్రసీమలో తగిన ప్రాధాన్యం లేదనేది వాస్తవం. అలానే వేతనాల విషయంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా సమంత తన సొంత చిత్రంలో అందరికీ సమానవేతం, గౌరవం అందిస్తోందని నందినీ రెడ్డి తెలిపింది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. అయితే అది సమంత ఓన్ బ్యానర్ లో ఉంటుందా? లేకపోతే... వేరే నిర్మాణ సంస్థ వీరితో మూవీ చేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. విశేషం ఏమంటే... సమంత, నందినీ రెడ్డి అనుబంధం ఎప్పటి నుండి బలంగా కొనసాగుతోంది. ఆ మధ్య ఆహా ఓటీటీలో సమంత 'సామ్ జామ్' పేరుతో చేసిన టాక్ షోకు నందినీ రెడ్డి క్రియేటివ్ డైరెక్టర్గా వ్యవహరించింది.

# కళ్లలో నీళ్లు తిరిగాయి : థమన్



సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తన సంగీతంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాడు. సినిమా సినిమాకు అదిరిపోయే మ్యూజిక్ అందిస్తూ దూసుకుపోతున్నాడు. అలాగే పాన్ ఇండియా రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు తమన్. ఈ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో యమా బిజీగా ఉన్నాడు. వైవిధ్యమైన మ్యూజిక్ అందిస్తూ.. కొత్త కొత్త సింగర్స్ ను పరిచయం చేస్తున్నారు తమన్. ప్రస్తుతం ఓజీ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు తమన్. ఇక సోషల్ మీడియాలోనూ తమన్ చాలా యాక్టివ్ గా ఉన్నాడు. రెగ్యులర్గా తన సినిమా అప్డేట్స్ ఇస్తూ అభిమానులకు కిక్ ఇస్తుంటారు తమన్. ఇదిలా ఉంటే తాజాగా తమన్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు అందరిని ఎమోషనల్ అయ్యేలా చేస్తుంది. తమన్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. "కళ్లల్లో నీళ్లు తిరిగాయి.. మనసంతా సంతోషంతో నిండిపోయింది.. ఇదే ఆనందమంటే" అంటూ ఓ ట్వీట్ చేశారు తమన్. అంతలా ఈ ట్వీట్ లో ఏముందంటే.. ఈ వీడియోలో ఓ పెద్దాయన హైవే పక్కన కూర్చొని జండా ఊపుతూ కనిపించాడు. ఓ హొటల్ ముందు కూర్చొని జండా ఊపుతూ.. ఆ హొటల్ కు వచ్చి భోజనం చేయండి అంటూ చెప్తున్నాడు. అంత మండుటెండలో కాళ్లకు చెప్పులు లేకుండా.. అంత కష్టపడుతున్న ఆ పెద్దయనను చూసి అటుగా కారులో వెళ్తున్న ఓ కుర్రాడు మానవత్వం చాటుకున్నాడు. ఇంత ఎండలో కాళ్లకు చెప్పులేకుండా.. కనీసం గొడుకు కూడా లేకుండా ఉన్నావ్ ఏంటి అని అడగ్గా..? ఏం చేయమంటావ్ బాబు.. హొటల్ వాళ్లు గొడుగు కొంటాం అని అన్నారు.. చెప్పులు అయితే రాత్రి కుక్కలు కొరికేశాయ్ అని తెలిపాడు. దాంతో చలించిపోయిన ఆ కుర్రాడు.. ఓ గొడుగు, చెప్పులతో పాటు ఓ జ్యూస్ బాటిల్ కూడా కొనుకొచ్చి ఇచ్చాడు. ఆ కుర్రాడు చూపించిన దయకు చాలా కృతజ్ఞతలు బాబూ అంటూ ఆ కుర్రాడి చేతిని ముద్దాడాడు ఆ పెద్దాయన. ఈ వీడియోను తమన్ షేర్ చేశారు.

# ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బెటర్ : తమన్నా



పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తు గా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

# ఆ సినిమాలో రామ్‌చరణ్‌తో గిన్నెలు తోమించిన సుకుమార్



రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్గా ఎదిగాడు. ఆయనతో దర్శకుడు సుకుమార్ గిన్నెలు తోమించాడట. రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన క్రేజీ ప్రాజెక్ట్ రంగస్థలం. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫేస్‌లోనే విభిన్న భావోద్వేగాలను పలికించి వాహ్ అనిపించాడు. అప్పట్లో నాన్ బాహుబలి రికార్డులు బ్రేక్ చేసన ఈ చిత్రం 200 కోట్లకుపైగా వసూళ్లని రాబట్టింది. చెవిటి వ్యక్తిగా రామ్ చరణ్ అద్భుతమైన నటనతో అదరగొట్టాడు. చిత్రంలో రామ్ చరణ్.. గిన్నెలు తోమడం, టాయిలెట్ తీసే సీన్లు ఉన్నాయి.

అయితే ఆ సీన్స్ రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోచేత సుకుమార్ చేయించడంతో ఫ్యాన్స్ కాస్త అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు ఆ సీన్స్ ఏదైన జిమ్మిక్కులు చేసి తీద్దామన్నా కూడా రామ్ చరణ్ తానే స్వయంగా చేస్తానని అన్నా డట. ఈ విషయం చిరంజీవికి తెలిశాక ఆయన రియాక్షన్‌కి వావ్ అనాల్సిందే.

రోజూ ఇంట్లో గిన్నెలు తోమే అలవాటు ఉన్నట్టుగా రామ్ చరణ్ ఆ సీన్‌లో చేశాడని, చాలా అనుభవం ఉన్న వ్యక్తిలాగా, బాగా పాత్రలో ఇన్‌వాల్వ్ అయి చేశాడని, అందుకే అది అంత సహజంగా వచ్చిందని ఆ సన్నివేశం గురించి సుకుమార్ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. చరణ్ అలా చేస్తుంటే మేము షాక్ అయ్యాం. చిరంజీవి ఈ సీన్ చూసి..ఈ సీన్ నువ్వే చేసి చూపించావ్ కదా చరణ్‌కి అని అడిగితే, లేదు సార్, నేను ఏం చెప్పలేదు. చరణ్ ఆ పాత్రని ఓన్ చేసుకొని నటించాడని సుకుమార్ అన్నాడట. చిరు అస్సలు నమ్మలేదు. అయితే రామ్ చరణ్ వంట చేసి రుచి చేసే సీన్ కూడా సహజంగా చేసాడని సుకుమార్ అన్నాడట. దానికి చిరు చాలా సర్‌ప్రైజ్ అయ్యాడట.

తండ్రికైన కొడుకుపైన మమకారం ఎక్కువే ఉంటుంది. కొడుకుకి ఏమైందని తెలిస్తే తండ్రి అల్లాడిపోతాడు. రామ్ చరణ్ విషయంలో చిరంజీవి కూడా ఓ సారి చాలా బాధని దిగమింగుకున్నాడట. మగధీర సినిమా సమయంలో చరణ్ కొన్ని ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తుంటే చిరంజీవి చూడా ఎంతగానో భయపడ్డారంట. అప్పుడే తన తండ్రి కూడా చిరంజీవి చేసే స్టంట్స్ చూసి ఎంత బాధపడ్డారోనని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇదే కాక మెగా వారసుడిగా ఇండస్ట్రీకి వచ్చిన

# రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ



కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వంద నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నాయకులు ఇబ్బందు లకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com